వేంకటేశ్వర శతకము

13526

శ్రీరస్తు.

శ్రీ

# వరము వెంకటేశ్వర

## సీసపద్యశతకము.

మైన యీ ♦ క్షితిమండలంబున
భూరివిద్యాతపోఽ ♦ ధారులైన
ధారుణీసురవరు ♦ ల్దదనువర్తనులైన
బేరులు సంపూర్ణ ♦ వివిధధాన్య
ధనసమృద్ధినిగాంచి ♦ మను శూద్రజనులచే
ననుపమానవిభూతిఁ ♦ దనరిమిగుల
వాసికెక్కిన బొల్ల ♦ వరపురంబున శ్రీని
వాసమూర్తి సదాని ♦ వాసమాత్మఁ
గోరి యప్పూరికుత్తర ♦ గోత్రియందు
భూరినిత్యోత్సవంబులఁ ♦ బూర్ణుఁడగుచు
వెంకటేశ్వరనామంబు ♦ వెలయఁదాల్చు
దేవదేవునిగీర్తింతు ♦ దినదినంబు.

# వెంకటేశ్వర శతకము

దేవదేవ మహాత్మ ♦ దీనమందార యా
శ్రీనివాసుఁడ నీదు ♦ సేవకులకుఁ
బారాయణార్థమై ♦ భూరిభక్తిరసంబు
మీఱుపద్యంబుల ♦ నూఱుచేసి
నీకర్పణముచేసి ♦ నిజదాసజనులలో
నాకల్పముగనుండ ♦ నాత్మఁదలఁచి
మామిళ్లపల్లినా ♦ మాంకితశేషాఖ్య
కవినేను సద్భక్త ♦ గణముపొగడఁ
జేసెదను బద్యశతకంబు ♦ స్థిరముగాను
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుటకును
భూరివైభవములఁబరి ♦ పూర్ణలీల
వెలసినట్టి రమాధీశ! వెంకటేశ.

ఇల్లువాకిలిఁబాసి ♦ యిల్లాలినెడఁబాసి
తల్లిదండ్రిగురుండు ♦ దైవతంబు
నెల్లబంధుజనంబు ♦ నీవకామది నెంచి
కల్లసంసారంబు ♦ కడకఁద్రెంచి
భావించిసర్వంబు ♦ బ్రహ్మమయంబుగా
సంచరించుచుముక్త ♦ సంగుఁడగుచుఁ
బరిపక్వహృదయుఁడై ♦ పరిపూర్ణభావంబు
గురుకటాక్షంబుచే ♦ గురుతెఱింగి
యెల్లవిభవంబులాత్మలోఁ ♦ గల్లలనుచుఁ
దలఁచి నిన్నుఁగొల్చుపరదేశి ♦ ధన్యుఁజేయ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ.

నీపాదయుగసేవ ♦ నిర్మలానందంబుఁ
బ్రాపింపుటకుఁదోవ ♦ పద్మనాభ
నీపాదయుగసేవ ♦ నిబిడసంసారాబ్ధి
గడతేరుటకునావ ♦ రామదేవ
నీపాదయుగసేవ ♦ నిఖిలపాపారణ్య
దావాగ్నిహోత్రంబు ♦ ధాతృజనక
నీపాదయుగసేవ ♦ నిజభక్తజనమనః
కామితార్థములకుఁ ♦ గల్పవల్లి
యెల్లవిభవంబులాత్మలోఁ ♦ గల్లలనుచుఁ
దలఁచి నినుఁ గొల్చు పరదేశి ♦ ధన్యుఁ జేయ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౪.

కమలాక్షననుఁజాలఁ ♦ గరుణఁజూడవదేల
కమలాహృదయలోల ♦ కనకచేల
నతభక్తమందార ♦ నానావిధవిహార
నవమన్మథాకార ♦ భవవిదూర
శరణార్థిజనపోష ♦ చారుకౌస్తుభభూష
గురుయోగిహృదయని ♦ గూఢవేష
వారినీలనిభదేహ ♦ హతభక్తజనమోహ
పరదేశిహృదయాబ్జ ♦ పరమగేహ
యెల్లవిభవంబులాత్మలోఁ ♦ గల్లలనుచుఁ
దలఁచి సేవించు పరదేశి ♦ ధన్యుఁ జేయ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౫.

నీపాదపద్మము ♦ ల్నెఱనమ్మినాఁడ నా
పాపామయంబులఁ ♦ బాపుమయ్య
యీపాపసంసార ♦ కూపంబులోనుండి
చేపట్టినన్నాదరిఁ ♦ జేర్చుమయ్య
కోపాదిదుర్గుణా ♦ టోపంబుఁదొలఁగించి
నీపాదయుగభక్తి ♦ నిలుపుమయ్య
నాపాలిదైవంబ ♦ నాపెన్నిధానంబ
యేపట్టులేనిన ♦ న్నేచకయ్య
యెల్లవిభవంబులాత్మలోఁ ♦ గల్లలనుచుఁ
దలఁచినినుఁగొల్చుబరదేశి ♦ ధన్యుఁజేయ
బొల్లవరముననిత్య వి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౬.

కామాదిదుర్గుణ ♦ గ్రామాహిదష్టమై
నామానసబలంబు ♦ నాశమొందె
వేమారునీదివ్య ♦ నామాక్షరంబుల
నామోములోపల ♦ నాననీవె
నీమంత్రమనుజగ ♦ త్క్షేమంకరౌషధీ
సామర్థ్యముననిత్య ♦ సౌఖ్యమీవె
నీమాయఁదొలఁగించి ♦ నామీఁదఁగృపనుంచి
ప్రేమార్ద్రదృష్టి నా ♦ క్షేమమెంచి
కరుణఁబాలింపకున్ననో ♦ కమలనాథ
నాకుదిక్కెవ్వరిఁకనీవె ♦ కాకధరణి
బొల్లవరమునఁ బరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౭.

హేమాంబరాదుల ♦ నెంతయార్జించినఁ
గామంబునకుఁదృప్తి ♦ గలుగఁబోదు
పిండివంటలనెంత ♦ దండిగాఁదిన్నను
నాలుకపైయాశ ♦ చాలుననదు
భామలతోనెన్ని ♦ మార్లుభోగించిన
మైథునాసక్తియు ♦ మానఁబోదు
కోమటికెన్నని ♦ కోట్లధనంబున్న
వ్యాపారమునవాంఛ ♦ వదలిపోవ
దిట్టియాశలు జగతిలో ♦ నెక్కువయ్యె
నిన్నుఁజింతించుటెన్నఁడు ♦ నీరజాక్ష
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౮.

హింసాపరంబగు ♦ సంసారమునునమ్మి
కంసారిపదసేవ ♦ గాననైతి
దారపుత్రాదుల ♦ భూరివాంఛలఁదీర్పఁ
గోరిశ్రీహరిభక్తిఁ ♦ గొల్వనైతి
బాలలీలాలాప ♦ పారవశ్యమునొంది
పద్మనాభునిపేరు ♦ పలుకనైతి
ముప్పుదేహంబున ♦ కుప్పతిల్లెనిఁకేమి
చెప్పుకొందుజముండు ♦ రొప్పికొనుచుఁ
గట్టికొనిపోవునింకెట్టి ♦ గతియునాకుఁ
దప్పులన్నియుమన్నించి ♦ దయనుబ్రోవు
బొల్లవరముననిత్యవి ♦ భూతిమెఱయ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౯.

ఆశాపిశాచికా ♦ వేశంబుగల్గిన
మంత్రిసామర్థ్యంబు ♦ మంటిపాలు
దారిద్ర్యమనుదావ ♦ దహనంబుదరికొన్న
బుద్ధిబలంబెల్లఁ ♦ బూదిపాలు
సంసారవిషయవాం ♦ ఛలుచాలఁగల్గిన
ధర్మకర్మంబులు ♦ ధరణిపాలు
కామినీజిజ్ఞాస ♦ కడుదుస్సహంబైన
గురుదేవతాభక్తి ♦ గుంటపాలు
నిట్టివిషయంబులాత్మలో ♦ నెట్టికొనిన
నెట్టివిద్వాంసుఁడునుజెడు ♦ హేతువులివి
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౧౦.

దాసోహమనియంటి ♦ దర్శనంబిమ్మంటి
శ్రీసమేతహరిప్ర ♦ సీదయంటి
నారాయణాయంటి ♦ నామొఱల్వినుమంటిఁ
జేరిభక్తునిదయ ♦ సేయుమంటిఁ
బాపాత్ముఁడరమేశ ♦ పాలింపుమాయంటిఁ
దాపత్రయంబును ♦ బాపుమంటి
వాసుదేవుఁడనాకు ♦ వరములిమ్మనియంటి
గాసిజెందించక ♦ కావుమంటి
నెల్లవిషయంబు లాత్మలోఁ ♦ గల్లలనుచు
దలఁచినిన్నుఁగొల్చుపరదేశి ♦ ధన్యుఁజేయ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౧౧.

శ్రవణమంగళములై ♦ నవనవామృతరస
ద్రవములూరెడువారి ♦ దాసకథలు
సెప్పెడిపండిత ♦ శ్రేణికిమర్యాద
దప్పెఁబండితవేష ♦ ధారులగుచు
మేళతాళంబుల ♦ మేళవించివిదేశ
గౌళబంగాళరా ♦ గములుబాడి
నాట్యాభినయముల ♦ నాణెంబుగాఁజూపి
బూటకములపొద్దుఁ ♦ బుచ్చువారి
కమితమర్యాదసేయు దు ♦ రాదరించి
కాలధర్మములీరీతిఁ ♦ గానుపించె
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొంటకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౧౨.

చిత్తంబునీపాద ♦ చింతనామృతమాని
మత్తిల్లుటెన్నఁడో ♦ మదనజనక
వక్త్రంబునీనామ ♦ వైభవంబునుతించి
వడిఁజెందుటెన్నఁడో ♦ వనజనాభ
కర్ణముల్నీగుణ ♦ కథలనాకర్ణించి
కడతేరుటెన్నఁడో ♦ కంసవైరి
కన్నులునీమనో ♦ జ్ఞాకారమీక్షించి
చెన్నొందుటెన్నఁడో ♦ శ్రీనివాస
నిన్నుఁగొనియాడఁగాలేని ♦ నిఖిలకరణ
నిచయమెల్లనువృథగాదె ♦ నీరజాక్ష
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొంటకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౧౩

# వెంకటేశ్వరశతకము.

నీపదాబ్జమరంద ♦ నిష్యందమగుగంగఁ
దలఁదాల్పఁడేమైదు ♦ తలలవేల్పు
నీమహామహిమాంబు ♦ నిధిచాలఁగొనియాడి
వాల్మీకిమునులలో ♦ వన్నెగాంచె
నీనామరూపము ♦ లనిరతంబుసేవించి
హనుమంతుడెంతేని ♦ ఘనతఁజెందె
నీకాలిధూళిమై ♦ సోఁకిగౌతమునాతి
రాతిరూపమువాసి ♦ ఖ్యాతినొందె
మీమహాత్త్వంబునకుమితి ♦ మేరగలదె
తెలిసివర్ణింపనెవ్వరి ♦ కలవిగాదు
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౧౮.

పుణ్యతీర్థంబుల ♦ మున్గిసేవించిన
భక్తిలేకయెముక్తి ♦ పడయరాదు
దానధర్మంబులఁ ♦ బూనిచేసినఁగాని
భక్తిలేకయెముక్తి ♦ పడయరాదు
ఉపవాసనిష్ఠల ♦ నొడలుగృశించిన
భక్తిలేకయెముక్తి ♦ పడయరాదు
యజ్ఞయాగంబుల ♦ నాచరించినఁగాని
భక్తిలేకయెముక్తి ♦ పడయరాదు
కలియుగంబునభక్తిము ♦ ఖ్యంబటంచుఁ
బరమభాగవతోత్తము ♦ లప్పలుకవినమె
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౧౯.

చేపవై ప్రళయాబ్ధి ♦ లోపలఁజరియించి
వేదచోరునిజంపి ♦ వెలసినావు
తాబేటిరూపంబు ♦ దాల్చికవ్వపుఁగొండ
మూపుననవలీల ♦ మోచినావు
వారాహరూపంబు ♦ వహియించికనకాక్షుఁ
జీరిధారుణిక్రిందఁ ♦ జేరినావు
నరసింహరూపంబు ♦ ధరియించిసురరాజ
పరిపంథిఁబరిమార్చి ♦ ప్రబలినావు
వటుఁడవై బలిబంధించి ♦ వఱలినావు
పటుకుఠారంబుచేరాజ ♦ పటలిద్రుంచి
స్వర్గసోపానములగట్టు ♦ పరశురామ
వేషుఁడవు బొల్లవరపురి ♦ వెంకటేశ. ౧౬.

ద్రుహిణుపంపునసుర ♦ ద్రుహులఖండింపఁగా
నరుణాంశుకులమునం ♦ దవతరించి
తపసిజన్నముగాచి ♦ తపనవిక్రములైన
ఖరదూషణాదుల ♦ గర్వమణఁచి
హరువిల్లుఖండించి ♦ యవనిజవరియించి
పరశురామునిభంగ ♦ పఱచితండ్రి
పనుపునవనికేగి ♦ పద్మాక్షిఁగోల్పడి
సుగ్రీవసఖ్యవి ♦ స్ఫూర్తిదనరి
వాయుసుతుఁజేతజానకి ♦ వార్తదెలిసి
కంధిబంధించిరాక్షస ♦ గణముద్రుంచి
రామనామంబుభువిని వి ♦ రాజిలంగ
వెలసితివి బొల్లవరపురి ♦ వెంకటేశ. ౧౭.

# వేంకటేశ్వర శతకము

ఎల్లభూతంబులం ♦ దేకస్వరూపమై
పరమాత్మయనిమును ♦ ల్పొగిఁబుతిసేయ
నిండినిశ్చలమై య ♦ ఖండభావంబున
నండపిండాండబ్ర ♦ హ్మాండములను
మెండుగావెలుగొందు ♦ చుందు దేవుఁడవీవె
యొండెద్దియునులేదు ♦ ఖండితముగ
పుండరీకాక్షయో ♦ పురుషోత్తమసవిత్రు
మండలాంతరదీప్య ♦ మానసీకు
దండములుసేసివినుతింతు ♦ ధాతృజనక
యెల్లవిభవంబులాత్మలోఁ ♦ గల్లలనుచుఁ
దలఁచి నినుఁగొల్చుపరదేశి ♦ ధన్యుఁజేయ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౧౮.

సిద్ధసాధ్యమునీంద్ర ♦ సేవ్యమానంబయి
తిరుపతియనుపేర ♦ ధరణిలోన
బరిపరివిధదివ్య ♦ ఫలవృక్షములచేత
నిరుపమానైశ్వర్య ♦ నిలయమగుచు
నిరవొందుశేషాఖ్య ♦ ధరణీధరముపైనఁ
గరమర్థిభక్తుల ♦ గణములిచ్చు
కానుకల్గప్పము ♦ ల్గైకొనివారికి
వరములిచ్చుచునిత్య ♦ వైభవములఁ
జెలగు దేవుఁడపరదేశి ♦ చేయుపూజ
స్వీకరించుటకిపుడు వేం ♦ చేసినావు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినటి రమాధీశ! ♦ వెంకటేశ ౧౯.

దేహగేహములందు ♦ మోహముంచఁగరాదు
విడచిపోయెడువేళ ♦ వెంటరావు
సంపదల్సతమని ♦ సంతసింపఁగరాదు
శంపాలతలమాడ్కి ♦ చలనమొందు
దారపుత్రాదులఁ ♦ దవిలినమ్మఁగరాదు
రారువెంబడినను ♦ రక్తులగుచు
సుఖదుఃఖములు రెండు ♦ సుస్థిరంబులుగావు
మాపురేపులగతి ♦ మాఱుచుండు
బుణ్యపాపంబులవి రెండు ♦ పురుషువెంట
నరుగుచుండునువానిని ♦ మఱువఁజనదు
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! వెంకటేశ. ౧౦.

క్రౌంచనెక్కెడుభక్త ♦ కోటులర్పించెడు
దండప్రణామశ ♦ బ్దంబులెసగ
గణగణాయనుకంచు ♦ గంటలమ్రోతలు
వీనులనమృతంపు ♦ సోనగురియ
నుత్సవార్థము తెచ్చి ♦ యునిచినమత్తేభ
ఘీంకారమాత్మకుఁ ♦ గేళిసలుప
వేదపారాయణ ♦ వాదనాదములాత్మ
కాదరాహ్లాదంబు ♦ లావహింప
కొండపైవేడ్కఁగొలువుండి ♦ కుతలమందు
భక్తజనులనుగావనా ♦ సక్తిమెఱయ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౧౧

క్లేశబంధములిచ్చి ♦ కీర్తించుభక్తుల
క్లేశబాధలవిద ♦ లించినావు
నిండుదోఁపులనిచ్చి ♦ నిన్నుఁగొల్చినవారి
కండదైయాపద ♦ లార్చినావు
కొప్పెరలోఁద్రవ్య ♦ మొప్పగించినవారి
తప్పులమన్నించి ♦ తనరినాఁడ
వుత్సవంబులుసేయు ♦ సురుగుణాఢ్యులభక్త
వత్సలత్వమునఁ గా ♦ పాడినావు
భక్తజనములకీర్తి ♦ భద్రములిడి
భక్తవత్సలుఁడనుపేర ♦ ప్రబలినావు
బొల్లవరముననిత్య వి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౧౨.

ఏదేవునామంబు ♦ వేదంబులమొదల
నాదిమస్వరమయి ♦ యతిశయిల్లు
నేదేవునకుబృధి ♦ వ్యాదిలోకములెల్ల
క్రీడార్థసాధన ♦ క్రియఁదనర్చు
నేదేవునకుజతు ♦ ర్వేదాదివిద్యలు
శాసనవాక్యసం ♦ చయములగును
నేదేవునకుశాశ్వ ♦ తైకవిజ్ఞానంబు
నిజరూపముగబుధుల్ ♦ నిర్ణయింతు
రట్టిదేవుఁడవీవెయీ ♦ యఖిలజగముఁ
బట్టిపోషింపశేషాఖ్య ♦ పర్వతమున
నెట్టుకొనిబొల్లవరమున ♦ నిఖిలజనుల
వేగరక్షింపవేంచేయు ♦ వెంకటేశ. ౧౩.

ఏదేవునకుసర్వ ♦ మేదినీసురవర్యు
లాననపఙ్క్తులై ♦ యలరుచుండు
నేదేవునకుధర్మ ♦ మూదినక్షత్రియు
ల్బాహుదండంబులై ♦ ప్రౌఢిగాంతు
రేదేవునకుసత్య ♦ వాదులౌసద్వైశ్యు
లూరుకాండంబులై ♦ శ్రీరహింతు
రేదేవునకునీతి ♦ వేదులౌశూద్రులు
పాదతలంబులై ♦ ప్రభవహింతు
రట్టినారాయణుండవై ♦ యలరునీవు
నెట్టుకొనియెల్లచోటుల ♦ నిలిచినావు
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౨౮.

ఈరేడులోకంబు ♦ లేకోదకంబైన
నందునారాయణుం ♦ డనఁగవెలసి
వారిమధ్యస్థిత ♦ వటపలాశంబుపై
బాలలీలవహించి ♦ పవ్వళించి
జగములన్నిఁటినిజ ♦ జఠరంబులోఁజొన్పి
కాలిబొట్టనవ్రేలు ♦ గ్రోలునీదు
లీలావిశేషముల్ ♦ శూలియుమఱితమ్మి
చూలియుబొగడంగఁ ♦ జాలరనఘ
జగములన్నియునీవయై ♦ నెగడినావు
నిగమములునిన్నునుతియింప ♦ నేరవహహ
బొల్లవరమునఁ బరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౨౯.

పరమభక్తుండైన ♦ పరదేశిచేసెడు
పరమభక్తికిమెచ్చి ♦ పద్మతోడ
ధరణిశ్రీవేంకటే ♦ శ్వరనామమునుదాల్చి
సిరులగుల్కెడుబోల్ల ♦ వరమునందు
నుత్తరదిశనుండు ♦ నుత్తమాలయమున
బుత్రిమిత్రులాసంగఁ ♦ బూనిమదిని
నిత్యపూజలునిత్య ♦ నీరాజనంబులు
నిత్యనైవేద్యముల్ ♦ నెఱయఁగల్గి
వెలయుచునుబురజనులకు ♦ వేడ్కలిడుచు
సిరులగుల్కితివౌరయో ♦ శ్రీనివాస
బోల్లవరమున నిత్య వి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౨౬

కల్లసంసారంబు ♦ కలలోనప్రపంచంబు
కరణినిక్కంబని ♦ కానవచ్చు
నిల్లువాకిలిధనం ♦ బిల్లాండ్రుతలిదండ్రు
లెల్లచుట్టంబులు ♦ హితులుసుతులు
జలబుద్బుదంబుల ♦ చెలువునఁగనుపింతు
నెలకొనిచిరములై ♦ వెలయవకట
ముదిమియురోగము ♦ ల్మునసరి దేహంబులఁ
దప్పకకొనిపోవు ♦ దథ్యమయ్య
కానధర్మంబెవెంటరాఁ ♦ గలదటంచు
న్యాయమార్గంబుదప్పక ♦ నడువమేలు
బోల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౨౭

శరణన్నమాత్రన ♦ శత్రువునైన ర
క్షణసేయుటకువిభీ ♦ షణుఁడెసాక్షి
పరమభక్తునిప్రేమఁ ♦ బాలింతువనుటకు
బ్రహ్లాదుఁడొక్కఁడే ♦ పరమసాక్షి
చిరకాలమునకైన ♦ మొఱవినిరక్షింపఁ
గరిరాజువిషయంబు ♦ గట్టిసాక్షి
సభలోనఁదనమాన ♦ సంరక్షణమునకై
మొఱపెట్టుపాంచాలి ♦ మొదటిసాక్షి
యిట్టిసాక్షులుగలరునా ♦ కేమిభయము
నమ్మిభజియింపనేయుపా ♦ యమ్మురాదు
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౨౮

పంచేంద్రియాసక్తి ♦ మించిలోకంబున
నంచితాచారంబు ♦ లస్తమించె
చంచలచిత్తులై ♦ జనులుదుష్కార్యముల్
జేయుటనాయుస్సు ♦ క్షీణమయ్యె
క్షీణాయువులబట్టి ♦ శిక్షింపఁగాలుండు
ప్రాణానిలేంద్రియ ♦ వ్యాప్తులైన
జీవాళులనుబట్టి ♦ దావాగ్నిలోనెట్టి
వేయురీతులఁబట్టి ♦ వేల్వఁగలఁడు
కానపాపంబులనుజేయ ♦ మానిసర్వ
మానవులుజ్ఞానవంతులై ♦ మనుటమేలు
బొల్లవరమున పరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౨౯

అర్చాస్వరూపంబు ♦ నాత్మలోఁజింతించి
కీర్తించుభక్తుల ♦ కిల్బిషముల
బాపిధన్యులఁజేసి ♦ పాలించుబిరుదంబు
పరమసంప్రీతితోఁ ♦ బట్టిసకల
దివ్యదేశంబుల ♦ దేవతామూర్తినై
దర్శనపూజాది ♦ ధానములను
జేసిసేవించెదు ♦ జీవకోటులకాత్మ
సాన్నిధ్యపదమిచ్చి ♦ శాశ్వతమగు
ముక్తినొసగెదుదేవనీ ♦ భక్తినాకు
కరుణతోడనుదయచేసి ♦ కావుమయ్య
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౨౯.

పాంచభౌతికమీప్ర ♦ పంచమంతయునిక్క-
మంచునెంచిభ్రమించి ♦ మించరాదు
ఎంచిచూచినసర్వ ♦ మీశ్వరాధీనంబు
చంచలంబధికదుః ♦ ఖాంచితంబు
గానసద్గురుబోధ ♦ మానసంబుననిల్పి
జ్ఞానినైసతతంబు ♦ మౌనియగుచుఁ
దిరుగుచుసర్వంబు ♦ హరిమయంబనినిత్య
పరిపూర్ణభావుఁడై ♦ పరగవలయు
యెల్లవిభవంబులాత్మలోఁ ♦ గల్లలనుచుఁ
దలఁచినిన్నుఁగొల్చుబరదేశి ♦ ధన్యుఁజేయ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౩౦

ఆలుబిడ్డలపైని ♦ నాగ్రహంబొదవించు
శీలవృత్తంబుల ♦ చేవద్రుంచుఁ
జుట్టపక్కంబులఁ ♦ జూడసిగ్గనిపించుఁ
మట్టుమర్యాదల ♦ మట్టగించు
పట్టెడుకూటికై ♦ పల్లెఁదిరిగించుఁ
జెట్టపనులనుజాలఁ ♦ జేయబంచుఁ
పరివారికంటికిఁ ♦ జాలమిగలిగించుఁ
గఱవెప్పుడున్నట్టు ♦ గానుపించుఁ
గాన దారిద్ర్యమీరీతి ♦ కష్టపఱచు
లేమికంటెనుబాపంబు ♦ లేదుధరణి
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. 3౨.

పండుగపర్వముల్ ♦ ప్రాప్తించినప్పుడు
పేదఱికముకంటెఁ ♦ బీడగలదె
తేరులుతిరునాళ్లు ♦ దెరలివచ్చినయప్డు
పేదరికముకంటెఁ ♦ బీడగలదె
యిష్టబంధువులింటి ♦ కేగుదెంచినయెడఁ
బేదరికముకంటె ♦ బీడగలదె
జంటలై పెండ్లిపే ♦ రంటముల్జనుదేరఁ
బేదఱికముకంటెఁ ♦ బీడగలదె
యెల్లపీడలకాస్పద ♦ మెంచిచూడ
పేదరికమంతపాపమీ ♦ పృధివిలేదు
బొల్లవరమున్నఁ బరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. 33.

ఇలలోనదుర్మదాం ♦ ధులగర్వమడగింప
నరయఁబేదరికంబె ♦ యంజనంబు
కామలోభాంధుల ♦ కన్నులుదెరపింప
నరయఁబేదరికంబె ♦ యంజనంబు
గురుదైవములదిట్టి ♦ పరిహాసించెడువారి
కరయఁబేదఱికంబె ♦ యంజనంబు
బీదసాదలబట్టి ♦ పీడించువారల
కరయఁబేదరికంబె ♦ యంజనంబు
పేదరికమంతపాపంబు ♦ లేదుగాన
దానికన్ననుమరణమెం ♦ తయునుమేలు
బొల్లవరముననిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౩౮.

కలశాబ్ధిలోనీవు ♦ కాపురంబుండి య
క్కరిరాజుగావంగఁ ♦ బరుగులెత్తె
కరమర్థిమీతోడఁ ♦ బరుగిడఁజాలక
సరసిజగేహిని ♦ చాలడస్సి
పురపురబాదము ♦ లొప్పిక్కనెత్తురుగార
గరుణతోనీక్షించి ♦ కడలిఁబాసి
కలినివేంకటశైల ♦ కటకదేశంబున
అలమేలుమంగతో ♦ నరుగుదెంచి
పరమభక్తునిబరదేశిఁ ♦ గరుణఁగావ
బొల్లవరమునకుత్తర ♦ భూమియందు
నిత్యవైభవములతోడ ♦ నిత్యముగను
వెలసినట్టిరమాధీశ! వెంకటేశ. ౩౯.

త్ర్యక్షుంపసర్వభూ ♦ తనివాసుఁడవునీవు
దేవళంబునుబర ♦ దేశియోగి
దృఢతరంబుగపను ♦ ల్దీరిచికట్టించి
పరిపూర్ణభక్తుఁడై ♦ ప్రబలెనహహ
భావింపభక్తుల ♦ భావసంశుద్ధికై
స్థావరరూపంబుఁ ♦ దాల్చిసకల
దివ్యస్థళంబుల ♦ దీపించునీకుర్వి
నీవిశ్వమంతయు ♦ నిష్టగృహము
గానమావంటివారిస ♦ ద్గతికిఁగాదె
దేవళంబునుగట్టించిఁ ♦ తివురుచెల్ల
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౩౬.

క్షీరాభిషేకార్థ ♦ మూరూరిభక్తులు
సౌరభేయులనియ్య ♦ సంతతంబు
దివ్యమంత్రములఁద ♦ త్క్షీరధారలచేత
పురుషసూక్తవిధాన ♦ పూర్వకముగఁ
బూజలుసేయించి ♦ పుణ్యంబులార్జించి
ఘోరపాపంబులఁ ♦ గూలఁద్రోసి
పరమభక్తులుసేయు ♦ పద్ధతిఁబ్రకటించి
హరికర్పణంబుగ ♦ నాత్మనెంచి
నిరుపమానందభరితుఁడై ♦ నిత్యసేవ
నీకుజరిపించిపరదేశి ♦ నిత్యకీర్తి
భూషణుండాయె నిత్యవి ♦ భూతితోడ
వెలసితివిబొల్లవరపురి ♦ వెంకటేశ. ౩౭.

సాధుసజ్జనకోటి ♦ నాదరంబునఁగాంచి
యన్నంబుబెట్టించు ♦ నర్థితోడ
భూసురేంద్రులుదారిఁ ♦ బోవుచోఁగనుపట్ట
భక్తితోడనుస్వయం ♦ పాకమిచ్చు
దేవునిపూజకై ♦ దివ్యపుష్పంబులు
దెప్పించిమాలిక ♦ లీర్పఁబంపు
భక్తులుకలమాది ♦ బహుధాన్యమర్పింపఁ
గణజంబులకునించి ♦ గట్టిపఱచి
నిత్యపూజలనీరీతి ♦ నెగడఁజేసి
యెల్లవిధములసేవించు ♦ నుల్లమలర
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బోషించుటకును
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. 3౮.

నిత్యనైవేద్యము ♦ లీనీరాజనంబులు
బరిత్యహంబునునిండు ♦ భక్తితోడ
జరిపించుచునుబ్రీతి ♦ శనివారమునరాత్రి
దేవునియుత్సవ ♦ దీపసేవ
అవనిపైమానవు ♦ లందఱుగొని యాడ
ధర్మమేజయమని ♦ దప్పకుండ
వేత్రంబుధరియించి ♦ వెట్టిఁబోలెఁజరించి
పుట్టగోచియునొక్క ♦ పట్టెడన్న
మనుభవించుచు దేవుని ♦ పనికిగాను
పాటుపడుచుండుపరదేశి ♦ పాలనార్థ
మవనిబొల్లవరంబున ♦ నధికలీల
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. 3౯.

ఊశికూరభక్తాదు ♦ లొప్పగించినసొమ్ము
దేవునియేకాంత ♦ సేవకొఱకు
దెచ్చికోవెలయందు ♦ దేవీగృహంబును
బావియుమంటప ♦ పాళిమొదలు
నానావిధములైన ♦ నవ్యశిలామయ
ద్వారబంధంబులు ♦ తోరణములు
వంటశాలయుమేలి ♦ వప్రంబలంకార
మంటపంబునుమేటి ♦ మహిమగుల్కు-
తులసివాటియుమొదలగు ♦ పలుగకముల
పూలచెట్లును దేవుని ♦ పూజకొఱకు
వృద్ధిగావించిపరధేశి ♦ విపులకీర్తి
వెలసెనౌరరమాధీశ! ♦ వెంకటేశ. ౪౧.

నీనామమేకదా ♦ నిఖిలజగన్నాత
జపియించుమంత్రంబు ♦ జగతిలోన
నీనామమేకదా ♦ నిజముగాబరికింప
తారకబ్రహ్మమం ♦ త్రంబనంగ
నీనామమేకదా ♦ నిజభక్తకోటికి
నిక్షేపమైనట్టి ♦ నిజధనంబు
నీనామమేకదా ♦ నిఖిలపాపారణ్య
దావాగ్నిహోత్రంబు ♦ దలచిచూడ
ఇట్టినీనామమంత్రంబు ♦ గట్టిజేసి
గట్టువిలుకానిజేపట్టి ♦ గౌరివెలసె
బొల్లవరమున పరదేశి ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౪౨

శ్రీపుష్పాలనునిన్ను ♦ నయుతవత్సరములం
దభిషిక్తుఁ జేసిన ♦ యధికఫలము
నేయిదీపంబులు ♦ నేత్రోత్సవంబుగా
వెలిగింపఁ జేసిన ♦ విపులఫలము
తులసీదళసమర్చ ♦ నలుకోటులకొలంది
పానరింపఁగల్గున ♦ మూల్యఫలము
లక్షగోవులనుస ♦ దక్షిణంబుగనీయు
నక్షయంబగునట్టి ♦ మోక్షఫలము
కలియుగంబునభక్తితోఁ ♦ గడియసేవ
నిన్నుఁదలంచినసుముకూరు ♦ నిశ్చయముగ
బొల్లవరమందునిత్య వి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! వెంకటేశ. ౭౨.

దేహంబునిజమని ♦ మోహవార్థిమునింగి
శ్రీహరిధ్యానంబు ♦ సేయమరచి
యాహారసంపాద ♦ నార్థమైయనిశంబు
కూహకవృత్తిజె ♦ కొనిచరించి
దారపుత్రాదులం ♦ దలిమోహముసఁ జేసి
ఘోరపాపంబులఁ ♦ గూలిపోతి
నేరీతిదరి జేర ♦ నీదుదుస్సంసార
వారాశినికమీద ♦ వారిజాక్ష
భూరిచింతలలోబడి ♦ పొరలజాల
శ్రీరమాధిపనీదాపు ♦ జేర్చకొమ్ము
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బోచుకొనుటకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౭౩.

ధరణీభరముడింప ♦ దైత్యులదండింప
హరిదశ్వకులమునం ♦ దవతరించి
జనకావనీనాథు ♦ తనయనుబెండ్లాడి
యనుజన్ముడనుదేర ♦ నతివగూడి
వనికేగినందున ♦ వైశ్రవణునిచేత
వనజాక్షిఁగోల్పడి ♦ వాలిఁద్రుంచి
సేతుబంధనమును ♦ జేసిలంకనుడాసి
యాతతాయులరావ ♦ ణాదిరిపుల
యమరులెన్నఁగబరిమార్చి ♦ యతివఁగూడి
నిండుమదితోడసాకేత ♦ నిలయమందు
రామనామంబుభువినివి ♦ రాజిలంగ
వెలసితివి బొల్లవరపురి ♦ వెంకటేశ. ౨౨.

అమ్మవారిప్రతిష్ఠ ♦ నధికోత్సవంబుగా
నిమ్మహిలోశాస్త్ర ♦ సమ్మతముగ
నిమ్మళంబునఁజేసి ♦ నిర్మలనిజకీర్తిఁ
గ్రమ్మఁజేసెనునెల్ల ♦ కడలయందు
నిమ్మాన్నడిక్కిధనవంతు ♦ లెవ్వరోనర్చిరి
యమ్మహాభావంబు ♦ సంటుశొనగ
యుర్విలోస్థిరముగా ♦ నుద్ధరించెనుభక్త
వర్యుడాపరదేశి ♦ వాంఛఁదీర
సర్వవర్ణంబులకునన్న ♦ సత్రముంచి
గుర్వతిథ్యాదిసజ్జన ♦ కోటిఁదనిపె
బొల్లవరముననిత్యవై ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౨౩.

సర్వశాస్త్రంబులు ♦ చదివినప్పటికైన
గురువులేకగుణంబు ♦ కుదురఁబోదు
పుణ్యతీర్థములందు ♦ మునిగిసేవించిన
గురువులేకమనస్సు ♦ కుదురఁబోదు
వాయుధారణలెన్ని ♦ వరుసగాజేసిన
గురువులేకమనస్సు ♦ కుదురఁబోదు
పంచగడ్డములెంత ♦ బెంచిచరించిన
గురువులేకమనస్సు ♦ కుదురఁబోదు
సద్గురువులేకసంసార ♦ సాగరంబు
దాటికడతేరశక్యమే ♦ తపసికైన
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౪౬.

నిరతంబుదేహంబు ♦ నేనునాయదియను
దురభిమానముచేతఁ ♦ దుళ్లిపడుచు
కామాదిశత్రువ ♦ ర్గముగెల్వఁజాలక
నీమాయలోబడి ♦ నిమిషమైన
దారపుత్రాదులం ♦ దలిమోహపాశంబు
వదలించుకొనలేక ♦ వ్యర్థముగను
కాలంబుగడపితి ♦ కమలాక్షనీపదాం
భోజచింతనలేక ♦ మోసపోతి
ఇంకనైననునన్నునీ ♦ కింకరునిగ
నేలుకొనుమంచుమొక్కెనీ ♦ పాలఁబడితి
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౪౭.

మనసార నీనామ ♦ మంత్రింబుఁదలచితే
ఘనపాపవనరాశిఁ ♦ గడగవచ్చు
చెవులార నీకథా ♦ శ్రవణంబొనర్చితే
భవరోగముల బాధ ♦ బాయవచ్చు
నోరార నిన్నుఁగూర్చి ♦ నుతులొనరించితే
ఘోరాపదలఁబాఱ ♦ గొట్టవచ్చు
కనులార నీమూర్తిఁ ♦ గలయవీక్షించితే
కర్మేంధనంబులఁ ♦ గాల్పవచ్చు
నెల్లవిభవంబులాత్మలోఁ ♦ గల్లలనుచుఁ
దలఁచి నిన్నుఁగొల్చుబరదేశి ♦ ధన్యుఁజేయ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౪౮

దానధర్మంబులు ♦ పూని చేసె[illegible]న్న
పితృసంభృతధనంబు ♦ పేరులేదు
యజ్ఞయాగంబుల ♦ నాచరించెదనన్న
స్వార్జితమైన ద్ర ♦ వ్యంబులేదు
తీర్థయాత్రలఁగడ ♦ తేరుదమనుకొన్న
దేహదార్ఢ్యములేదు ♦ దిమ్మరుటకు
జపతపంబులనైన ♦ సల్పుదమనుకొన్న
చిత్తంబునిలువక ♦ చెదరిపోవు
కాన నీనామమంత్రమె ♦ కలియుగమున
పఠనసేయుట ముఖ్యంబు ♦ పద్మనాభ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౪౯

# వేంకటేశ్వర శతకము.

గురుపాదయుగసేవ ♦ ఘోరసంసారాబ్ధిఁ
గడ తేరుటకు నావ ♦ కమలనాభ
గురుపాదయుగసేవ ♦ హరిహరబ్రహ్మాది
పరమపదంబున ♦ కరుగు త్రోవ
గురుపాదయుగసేవ ♦ కరణత్రయాఘంబు
పరిహరింప విశల్య ♦ కరణితీవ
గురుపాదయుగసేవ ♦ శరణుబొందిన వారి
నరసి రక్షింపంగ ♦ నమృతసేవ
గాన గురుపాద సేవ స ♦ ద్గతికి దెరవు
నమ్మి సేవింప దురితంబు ♦ నాశమొందు
బొల్లవరమునఁ బరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౫౮

అఖిలకర్మఫలంబు ♦ హరికర్పణముఁజేసి
సుఖదుఃఖముల మదిఁ ♦ జొఱయనీక
సమవృత్తియై నిత్య ♦ సంసారవిధమునఁ
జరియింపుచుండెడి ♦ జ్ఞానికరయ
పుణ్యపాపంబుల ♦ పొందొడఁగూడదునే?
నీటి లోపల నళి ♦ నీదళంబు
రీతిభాసిల్లు హ ♦ రిప్రబోధము గల్గి
ఖ్యాతి గాంచుమహాత్మ ♦ గణములోన
గాన హరిభక్తియోగంబు ♦ గలిగెనేని
జీవభావంబు దొలఁగితా ♦ దేవుఁడగును
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౫౯

దేవకార్యార్థమై ♦ తిరిగి భిక్షంబెత్తి
తెచ్చిన ధనమంత ♦ దేవళంబు
పనికిఁగానుపయోగ ♦ పరచితానందులో
నించుకైననుమిగి ♦ లించితినక
తనపొట్టకెవరేని ♦ ధర్మార్థమిడినట్టి
యన్నంబుదినుచుదా ♦ ననవరతము
పుట్టగోచి ధరించి ♦ భోగమ్ము ద్యజియించి
శీతోష్ణసుఖదుఃఖ ♦ చింతలేక
గాఢవైరాగ్యసంపత్తి ♦ గడలుకొనఁగ
ధరఁజరించెడి పరదేశి ♦ ధన్యుఁజేయ
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౨౦.

చిత్తశుద్ధినిఁజేయు ♦ చిఱుతపున్నియమైన
పరిపాకమున గొప్ప ♦ ఫలమునిచ్చు
శుక్తిలోపల బడ్డ ♦ సూక్ష్మనీరకణంబు
మంచిముత్తియమునై ♦ మించుకరణి
ఆదరంబున బెట్టు ♦ సాదమించుకయైన
బేదవారికిఁబెద్ద ♦ పెరిమెనిచ్చు
శ్రద్ధతోడుతఁజేయు ♦ సకలధర్మంబులు
పెద్దగాఁగనుపించు ♦ పేరుగాంచు
గాన దానంబుధర్మంబు ♦ ధనికుఁడరసి
చేసినట్లైన యది చాల ♦ శ్రేష్ఠమగును
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౨౧.

# వేంకటేశ్వరశతకము

హరినామధేయంబు ♦ నవశుఁడై పఠియింప
దురితంబులనుబట్టి ♦ ద్రుంచివేయు
వైకుంఠు నామంబు ♦ పలికిన యంతట
శోక మోహంబుల ♦ చొప్పడంగు
అచ్యుతనామధే ♦ యౌషధంబును గొన్న
ముక్తరోగుండయి ♦ మునమునొందు
మధుసూదనునినామ ♦ మంత్రంబుఁదలచిన
విధుతపాపుండయి ♦ విష్ణుఁగలయు
తలప నిక్కవినామమం ♦ త్రంబుకన్న
దురితములబాపుకొననొండు ♦ త్రోనలేదు
బొల్లవరముననిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౫౮.

పుట్టుచావులు లేని ♦ బోధమార్గము సున్న
గట్టిగా గురుపంచఁ ♦ గాచకున్న
మూఁడుమూర్తులమొట్ట ♦ మొదలెరుంగుట సున్న
గట్టిగా గురుపంచఁ ♦ గాచకున్న
కామాదిశత్రువ ♦ ర్గము నడంచుటసున్న
గట్టిగా గురుపంచఁ ♦ గాచకున్న
సుఖదుఃఖముల మూల ♦ సూత్రమెరుగఁసున్న
గట్టిగా గురుపంచఁ ♦ గాచకున్న
సద్గురుండనుదర్పణ ♦ సరణిలేక
తన్నుతానుఁగనుంగొన ♦ టన్నసున్న
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసీనట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౫౯.

కలికాలభవఘోర ♦ కలుషసంతమసాలి
పరిత్యగ్రహేళినీ ♦ పాదధూళి
కామాదిదుర్గుణ ♦ గ్రామమత్తగజాళి
పంచాననంబు నీ ♦ పాదధూళి
భవసంచితానేక ♦ పాపవారిదపాళి
పవమాన కేళి నీ ♦ పాదధూళి
తాపత్రయాగ్నిసం ♦ తప్తజీవులపాలి
పరిపూర్ణవృష్టి నీ ♦ పాదధూళి
పాపపర్వతదంభోళి ♦ పాదధూళి
భక్తమానసహంసాళి ♦ పాదధూళి
బొల్లవరమున నిత్య వి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౫౬.

గురుపాదయుగళంబు ♦ గోరి సేవించిన
నరయఁ బ్రహ్మానంద ♦ మబ్బుటకు దె?
గురుపాదయుగళంబు ♦ గురుతుగా నమ్మిన
బరమాత్మభావంబుఁ ♦ బడయుటరుదె?
గురుపాదయుగళంబు ♦ గూర్చి భజించిన
దోషంబులన్నియుఁ ♦ దొలఁగుటరుదె?
గురుపాదయుగళంబు ♦ మరుగు జొచ్చిన వారి
కాపత్పరంపర ♦ లణగుటరుదె?
గానసద్గురు పదసేవఁ ♦ గలిగెనేని
భుక్తిముక్తులు నిజముగాఁ ♦ బొందవచ్చు
బొల్లవరమున నిత్య వి ♦ భూతితోడఁ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౫౭

చిత్తంబు భవదీయ ♦ సేవాచరణమందు
వక్త్రంబు మీస్తోత్ర ♦ వాక్యములందు
నాలుక నీమంజు ♦ నామాక్షరములందు
శ్రవణంబు నీగుణ ♦ శ్రవణమందు
చూట్కులు నీదివ్య ♦ సుందరాకృతియందు
జేతులు పూజాది ♦ శేవమందు
పాదముల్ప్రాసాద ♦ పరివేష్టనములందు
తల నీనమస్కార ♦ తతులయందు
నియమనము జేసి నీభక్తి ♦ నిష్ఠనాకు
జెదరకుండఁగ జేయుమో ♦ శ్రీనివాస
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౧౦.

విషయశాఖలపైన ♦ వివిధలీలఁ జరించు
చపలచిత్తంబను ♦ గపినిఁబట్టి
భవహరంబగు నీదు ♦ పాదమూలంబున
భక్తిపాశంబునఁ ♦ బాఱనీక
దృఢముగా బాధించి ♦ దినదినక్రమమున
స్వాయత్తపరచి ని ♦ స్సారమైన
తుచ్ఛసంసారంపు ♦ త్రోవనఁ బోనీక
ముక్తసంగుల మార్గ ♦ మునజనంగఁ
జేసి రక్షింపుమో దేవ ♦ శ్రీనివాస
వాసవార్చితపద! నీకు ♦ వందనములు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౧౧.

వేదవేదాంగాది ♦ విద్యావిచారంబు
మేదినీసురలకు ♦ చేదుదోచె
వర్ణాశ్రమాచార ♦ వర్తనంబులుదమ
నిర్ణయంబులుసెడి ♦ నీటఁగలిసె
దేవతాదిపితృవి ♦ ధిక్రియల్వ్రిరమించి
జీవనార్థంబులు ♦ క్షితినడంగె
కలిదోషమునధర్మ ♦ మిలనిల్వఁ బడలేక
కులహీనజనులందు ♦ గురిగనిల్చె
గాన బ్రాహ్మణజాతికి ♦ గౌరవంబు
నాడునాటికి సన్నమై ♦ నాశమగునె
బ్రొల్లవరమున భక్తులఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ॥ ౨.

హరియన్న నరకంబు ♦ తెరువున జనకుండ
నరునిసంరక్షించు ♦ నామమహిమ
నారాయణాయన్న ♦ నందకధరుదివ్య
మందిరంబును జేర్చు ♦ మంత్రమహిమ
మాధవాయని యన్న ♦ మాయనుఁ దరియింప
జేయుదివ్యాక్షర ♦ శ్రేణిమహిమ
వాసుదేవా యన్న ♦ వసుధ జన్మించక
శ్రీసమేతునిఁ జేరు ♦ సిద్ధమహిమ
నామమంత్రప్రభావమ ♦ నంతమగుట
తెలియనేరరు దేవనీ ♦ దివ్యమహిమ
బ్రొల్లవరమునఁబరదేశీఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ॥3.

# వెంకటేశ్వరశతకము

శ్రీనివాస సహస్ర ♦ శీర్షభక్తులఁగావ
పూని బొల్లవరాఖ్య ♦ పురమునందు
పరదేశి యనుభక్త ♦ వరుని ప్రార్థనచేత
సిరిఁగూడివిజయంబు ♦ జేసినావు
నీకు మానసభవా ♦ నేకోపచారము
ల్గావింప నాచిత్త ♦ కమలమందు
వేడుక లిగురొత్త ♦ వివిధార్చనంబుల
గావింతు ననునిండు ♦ కరుణఁజూడు
భక్తగణముల పాలిటి ♦ పారిజాత
భుక్తిముక్తుల దయచేసి ♦ బ్రోవుమయ్య
బొల్లవరమున పరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౬౨.

సదయాంతరంగ నా ♦ స్వాంతపద్మమునందు
ముదమారనినుఁ జేర్చి ♦ మ్రొక్కికొలుతు
మదిలోన నేఁజేయు ♦ మానసపూజల
ముదమొంది ధ్యానంబు ♦ మొదలుగాగ
పదియారుపూజల ♦ పరితుష్టినొందియా
పదలన్నిబాపి నీ ♦ పదమొసంగి
తుదిలేని నీకృపా ♦ నిధికిఁబాత్రునిఁజేసి
మదమోహహేతుతా ♦ మసమణంచి
చేరి రక్షింపవేని యో ♦ నీరజాక్ష
భూరిజన్మంబులనుఁబడి ♦ ఘోరలఁజాల
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినటిరమాధీశ! ♦ వెంకటేశ. ౬౩.

భావింతు నీదివ్య ♦ పాదపద్మంబుల
పావననామముల్ ♦ పఠనసేతు
వర్ణింతు నీకథా ♦ వారాశివిభవంబు
కర్ణముఃల్దనియ నీ ♦ కథలువిందు
పూజింతు నీయాది ♦ పూరుషరూపంబు
జరియింతు నీభక్త ♦ జనులలోన
జపియింతు నీనామ ♦ చతురక్షరంబుల
నపవర్గసిద్ధికై ♦ యనవరతము
భక్తజనపాపసంహార ♦ భవవిదూర
యెల్లవిభవంబులాత్మలో ♦ గల్లలనుచు
దలచి నినుగొల్చుపరదేశి ♦ ధన్యుఁజేయ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౭౪.

ఆశాహానముచేసి ♦ యాంతరంగికభక్తి
సేవింతునో దేవ ♦ శ్రీనివాస
వేవేగమచ్చిత్త ♦ విమలసౌధమునందు
శ్రీవనితామణి ♦ జేరినిలిచి
భావకల్పితములౌ ♦ బహువిధపూజల
గైకొనినామీద ♦ కరుణనించి
జన్మకర్మాది వాస ♦ నల బోగొట్టినీ
చిన్మయపదమున ♦ జేర్చుమయ్య
దయనుబాలింపకున్ననీ ♦ దాసజనుల
నరసిరక్షించువారునా ♦ కొరులుగలరె
ధరనుబొల్లవరాఖ్య ♦ పత్తనములోన
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౭౫.

## వెంకటేశ్వరశతకము

హృదయాబ్జకోశంబు ♦ విదళించి యందునీ
యుదయార్కకోటిస ♦ ముజ్జ్వలంబు,
మదనకోటిప్రతి ♦ మానసౌందర్యంబు
నగు దివ్యరూపంబు ♦ ననవరతము
చెదరని భక్తిచే ♦ చింతనంబొనరించి
పదియింద్రియంబుల ♦ ఘణమణంచి
మదినిబ్రహ్మానంద ♦ మగ్నంబుఁగావించి
కుమరైన మేటి త్రి ♦ కూటమందు
బొదలుపరమాత్మునగని పరి ♦ పూర్ణభావు
లయితి తొల్లింటిసన్మును ♦ లమరవంప్య
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౬౯.

హరినామకీర్తనం ♦ బను నంజనముచేత
పరమాత్మభావంబు ♦ బడయవచ్చు
హరినామ చింతనం ♦ బను నౌషధముచేత
దురితరోగంబుల ♦ దోలవచ్చు
హరినామకీర్తనం ♦ బను నాయుధముచేత
శారీరశత్రుల ♦ జదుమవచ్చు
హరినామచింతనం ♦ బను లవిత్రముచేత
ఘోరపాపలతాళిఁ ♦ గోయవచ్చు
హరిదలంచిన దురితంబు ♦ లణగిపోవు
గరుడు గనుగొన్న పాముల ♦ కరణిధరణి
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౭౦.

ఆహారనిద్రాభ ♦ యవ్యవాయంబులు
పశువులకునుబోలె ♦ ప్రజలకెల్ల
సామాన్యములు,విశే ♦ షంబువివేకింప
ధర్మమొక్కటియని ♦ తెలుపవలయు
ధర్మమార్గము ద్రోవ ♦ దప్పినమనుజుండు
నాల్గుకాళులు లేని ♦ నరపశువని,
ధరణిలోఁ బెద్దల ♦ ధర్మాత్ములనివాని
పొరుగున బోవరా ♦ పురుషపశువు
చర్మ మాత్రపతత్త్రుల ♦ చరణములకు
కాలిజోడునకైన ♦ వీలుపడదు
బొల్లవరమునఁ బరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౮౮.

హరినామసంకీర్త ♦ నామృతపానుఁడ
నరులార యికనుజ ♦ న్మంబులేదు
కరిరాజవరదుని ♦ కథలాలకింపుఁడీ
దురితాబ్ధి గడతేరు ♦ దురు నిజంబు
గోవిందు మహిమంబు ♦ భావించితెలియుఁడీ
శ్రీవధూరమణునిఁ ♦ జేరఁగలరు
సాధుసజ్జనముల ♦ సంగతి సేయుఁడీ
బోధమార్గము మీకు ♦ బొందుపడును
కల్లసంసార మీఁగతి ♦ గడచినారు
తొల్లి యోగీంద్రులెల్ల! యీ ♦ త్రోవఁదెలిసి
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టి రమాధీశ! వెంకటేశ. ౮౯.

నీపాద సంభూత ♦ నీరమా సురలోక
సోపానమైసర్వ ♦ పాపమణఁచు
నీపాద సంభూత ♦ నీరమా గిరిసుతా
సాపత్న్యమున చాల ♦ సౌఖ్యమొందె
నీపాద సంభూత ♦ నీరమా శంతను
భూపాలు పత్నియై ♦ పుత్రుఁబడసె
నీపాద సంభూత ♦ నీరమా కపిలషిఁ
కోపాగ్నిభస్మంబుఁ ♦ గోరితడిపె
ఇట్టినీపాదనీరంబు ♦ నెవ్వరేని
మునిగి సేవింపవారికి ♦ మోక్షమబ్బు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౭౦.

హరినామకీర్తనం ♦ బంత్యకాలమునందు
మరువక జపియించు ♦ మానవుండు
పరిహృతబహుజన్మ ♦ పాపబంధనుఁడయి
యాత్మసాక్షాత్కార ♦ మధిగమించు
యాత్మసాక్షాత్కృతి ♦ నధిగమించుట జేసి
కర్మానుబంధముల్ ♦ కడకు దొలఁగు
కావునకర్మాను ♦ గమనంబు దేహంబు
వఱకుఁగాని జీవున ♦ కొకటి లేదు
శ్రవణ మననాదులనుఁ జేసి ♦ భవము బాసి
శివుడు శివుడయి వెలయు ని ♦ శ్రేణియదియు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౭౧.

తెల్లవారగ లేచి ♦ దేహయాత్రలు దీర్చు
టెల్లవారికి గర ♦ ణీయమయ్యె
మధ్యాహ్నమైనంత ♦ మజ్జనభోజన
క్రియలొనర్చుట ముఖ్య ♦ నియమమయ్యె
సాయంసమయమైన ♦ సర్వమానవులకు
నిద్రావ్యవాయముల్ ♦ నియతమయ్యె
తక్కినవేళల ♦ తమతమసంసార
మొక్కొక్కరికి జాల ♦ యెక్కువయ్యె
అదను దొరకక దేవ! నీ ♦ పదయుగంబు
కుదురుగా నమ్మి ♦ కొల్చుటకదను లేదు
బొల్లవరమున నిత్య వి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౨౨.

కామాదిశత్రువ ♦ ర్గము గెల్వలేకున్న
శ్రీమనోహరుదివ్య ♦ సీమసున్న
అష్టాక్షరీమంత్ర ♦ మభ్యసింపక యున్న
పుట్టుచావులు లేని ♦ పొలముసున్న
అరయ సద్గురుపాద ♦ మాశ్రయింపక యున్న
హరినిగాంచెడు పెద్ద ♦ తెరువుసున్న
సంసారమోహంబు ♦ సమయఁజేయక యున్న
కంసారిభక్తసం ♦ గతియుసున్న
గాన సత్సంగమముయుక్తి ♦ కారణంబు
మానవులకెల్ల కాలంబు ♦ మరువజనదు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. 23.

నారాయణాయను ♦ నాలుగక్షరముల
పారాయణమె, దేవా ♦ ధారికరయు
ఘోరాపదలఁద్రుంచి ♦ భూరిపాపమడంచి
నీరేజనేత్రుని ♦ నిలయమునకు
జేరంగ జీవుల ♦ జేరుచు మంత్రంబు
ధీరుఁడై తెలతెల ♦ వారునప్డు
దారపుత్రాదుల ♦ దలఁపులన్నియు మాని
శ్రీరమారమణ'తో ♦ శ్రీనివాస
నుచు దేవుని ననిశంబు ♦ నభినుతింప
నరకమెన్నటికిని లేదు ♦ నమ్మకంబు
బొల్లవరమున పరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౪౮.

కామంబుదినదిన ♦ క్రమమున గుదియింప
ధీమంతుఁడైకడ ♦ తేరునరుడు
ఆజ్యమగ్నినిఁబోయ ♦ నంతకంతకుమండి
యభివృద్ధిఁగాంచిన ♦ యట్లు,ఁగామ
మనుభవించిన తీరు ♦ ననుమాటశూన్యంబు
కామానలంబుచేఁ ♦ గలుగు క్రోధ
మదియార్పబడకున్న ♦ నవ్వేలదండ్రుల
మదమునఁజంపున ♦ మ్మానవుండు
గానఁ గామంబుక్రోధంబు ♦ మానవులకు
నాంతరంగికశత్రువై ♦ యతనిజెరుచు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౪౯.

తనదిగానిది యెంత ♦ ధనమైనదానిపై
మనసుఁ జేర్పఁగరాదు ♦ మానవునకు
తనదిగానిది యెట్టి ♦ ధవళాక్షియైనను
మనసుఁ జేర్పఁగరాదు ♦ మానవునకు
తనదిగానిది యెంత ♦ వినదగుసొమ్మైన
మనసు జేర్పఁగరాదు ♦ మానవునకు
తనదిగానిది యెంత ♦ తపనీయచయమైన
మనసు జేర్పఁగరాదు ♦ మానవునకు
తనకుఁగట్టా ర్జితంబైన ♦ దమిడిగాని
చాలునని యెడివాఁడుసా ♦ త్వికుఁ డుండు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ.

తనలోని శత్రుల ♦ దండింపగాలేక
మునుపటి పెద్దలు ♦ మోసపోయి
వనితామణులమీఁది ♦ వాంఛలలోఁజిక్కి
ఘనయోగములమంటఁ ♦ గలిపికొనుచు
ననిశంబు సంసార ♦ మనుమోహమునఁజిక్కి
జన్మకర్మాదిల ♦ క్షణసముద్ర
మునమున్గిపోయిరి ♦ మూర్ఖుఁడనే నెంత
ఘనుఁడను దేవ! నా ♦ మనములోన
గాఢతమమైన భక్తిని ♦ గలుగఁ జేసి
దాసజనములలోఁ జేర్చ ♦ దయనుగావు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. 22.

దేహంబుపై యాశ ♦ తీరదెప్పటికైన
శ్రీహరిస్మరణంబు ♦ సేయవలయు
మోహాలతాబంధ ♦ ములఁద్రెంపగోరిన
శ్రీహరిస్మరణంబు ♦ సేయవలయు
అంతరంగికశత్రు ♦ లార్వురఖండింప
శ్రీహరిస్మరణంబు ♦ సేయవలయు
విషయవాంఛలనెల్ల ♦ విడువంగవలెనన్న
శ్రీహరిస్మరణంబు ♦ సేయవలయు
కలియుగంబున పాపసం ♦ కటముడంచు
శ్రీహరిస్మరణంబున ♦ చేటులేదు
బొల్లవరముననిత్యవి ♦ భూతితోడఁ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౭౮.

కుదురుగాఁగూర్చుండి ♦ చెదరనిభక్తితో
హృదయంగమములైన ♦ మృదుపదంబు
లదికికవిత్వంబు ♦ నల్లినీకర్పించి
పదిలమౌవైకుంఠ ♦ పట్టణమున
ముదమారసారూప్య ♦ మోక్షసామ్రాజ్యాఖ్య
పరమపదంబును ♦ బడసినట్టి
హరిదాసజనులలో ♦ నరయంగనొకడనై
యుండగాఁగోరినీ ♦ యండఁజేరి
నాడనో దేవనినుగొని ♦ యాడనెంత
వాడ? ననుకంపదృష్టినన్ ♦ జూడవేల
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౭౯.

నీవుండు కొండపై ♦ నిఖిలదేవతలుదా
మేవేళనివసించి ♦ హేలతోడ
శ్రీవృక్షరూపులై ♦ సేవించుచున్నారు.
దేవదేవ! మహాత్మ ♦ దివ్యవనిత
లేసంకఁజూచిన ♦ తీవెలై నీపూజ
గావించుచున్నారు ♦ కాంక్షతోఁడ
భావింప నీయొక్క ♦ కోవెల తెరవున
గోవిందనామంబు ♦ గొల్లలాఁడి
జీవనంబులు గడపెడి ♦ జీవులెల్ల
భావిజన్మాదులందునఁ ♦ బరమమునులు
బొల్లవరమున నిత్యావి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౮౦.

కోవెలలోనుండు ♦ కోతులన్నియు నిన్నుఁ
గొల్వ డెబ్బదిరెండు ♦ వెల్వకపులు
రాముఁడవై నీవు ♦ రాజ్యంబుపాలించి
నీవుండు వైకుంఠ ♦ నిలయమునకు
వేవేగ వేంచేయ ♦ నీవెంటఁజనలేక
శ్రీవెంకటేశాఖ్య ♦ శిఖరియందు
నీవు దేవుఁడవయి ♦ నిలిచెదవని యెంచి
సేవసేయఁగఁ గొండఁ ♦ జేరినారు
భావిజన్మాదులా కోతి ♦ బలగమునకు
లేవు బరికింప నీవిప్డు ♦ లీలతోడ
బొల్లవరమున నిత్యావి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౮౧.

# వెంకటేశ్వరశతకము.

బొల్లవరంబె నీ ♦ కల్ల వైకుంఠంబు
కోవెలయే నీకు ♦ గోప్యగృహము
ప్రాకారమే నీకుఁ ♦ బ్రణవస్వరూపంబు
శ్రీకాంతయే నీయ ♦ చింత్యశక్తి
పరదేశియే నీకు ♦ ప్రార్థితప్రవరుండు
పడమటికోనేరు ♦ విరజతటిని
సరిలేని గోవులే ♦ పరమభక్తులుగల్గి
ధరణిపై వైకుంఠ ♦ ధర్మమొప్పి
నిరుపమాన విభూతితో ♦ నిలచినావు
పురజనుల నేటిభక్తులఁ ♦ బ్రోచినావు
ధరణిబొల్లవరాభిధ ♦ పురమునందు
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౮౨.

పెండ్లి పేరంటంబు ♦ లిండ్లలో నెరవేర్ప
లేకకొందఱు చాల ♦ రిక్తులగుచు
నీకొండకరుదేర ♦ నిష్కమైనను లేక
భుక్తిముక్తులకును ♦ మూలమయిన
నీదు సాన్నిధ్యంబె ♦ నిఖిలశుభంబుల
కాస్పదంబనియెంచి ♦ యాచరింప
దంపతులకును న ♦ త్యాయురారోగ్యముల్
మేదురసంపద ♦ ల్నెలొసంగి
రక్షణముసేతు వోపక్షి ♦ రాజవాహ!
భక్తరక్షణదక్ష దీ ♦ వ్యత్కటాక్ష
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టి రమాధీశ! వెంకటేశ. ౮౩.

వసుధపై రెండవ ♦ వైకుంఠమననొప్పి
నిరుపమానానంద ♦ నిలయుఁడైన
హరిపుండరీకాక్షుఁ ♦ డార్తశరణ్యుండు
పరమాత్ముఁడిందిరా ♦ పతిసమస్త
పరికరంబులతోఁడ ♦ పరదేసి యందలి
కరుణావిశేషంబు ♦ గానుపింప
సిరిఁగూడి విజయంబు ♦ చేసినకతమున
నరులందఱు భక్తి ♦ నతులొనర్చి
దురితమెడఁబాసి కడతేరు ♦ తెరవుగలిగె
ననుచుఁగొనియాడ నవనిలో ♦ ఘనత మెఱయు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౮౮.

కమలాప్తదాసహ్యా ♦ త్కమలభాస్కరనీవు
కలికాలజనులకు ♦ గల్మషముల
కమరఁజేయుటకు వే ♦ ంకటశైలమునఁ జేరి
కడలేని యాపద ♦ ల్గలుగువారి
కొండకు రప్పించి ♦ ముండితులనుజేసి
దండుగ బెట్టించి ♦ గండడంచి
నిండుదోపులు దోచి ♦ నిర్మలులనుఁ జేసి
దండించురాజన ♦ దనరినావు
ఇట్టి సాహసమెవ్వరి ♦ కేనిఁగలదె
దిట్టతనమున నీవంటి ♦ దేవుఁడెవఁడు
బొల్లవరమునవనిత్యవి ♦ భూతి తోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౮౯.

# వెంకటేశ్వరశతకము.

శ్రీకరణంబుల నొక్క ♦ తీరుగా నడచుటే
సకలధర్మంబులు ♦ సలిపినట్లు
సర్వభూతములందు ♦ సమబుద్ధిగల్గుటే
యెల్లవిద్యల సార ♦ మెఱిఁగినట్లు
మమకారమడఁగించి ♦ మదిఁజక్క నిల్పుటే
నాలుగాశ్రమములు ♦ నడపినట్లు
గురుమంత్రమున మది ♦ కుదుళ్ఁగా నిల్పుటే
పరమాత్మరూపంబుఁ ♦ బడసినట్లు
వేయిపుణ్యంబులికయేల ♦ వేద్యమేల
సర్వశాస్త్రంబుల విచార ♦ సరణియేల
బొల్లవరమునఁ బరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౮౬.

ధరణిలో వెంకటే ♦ శ్వరుఁబోలు దేవుండు
వివరింపగా లేఁడు ♦ వెఱ్ఱులార
కలికాలమున శక్తి ♦ గలవేలుపాతండు
బహుభోగభాగ్యసం ♦ పదలుగల్గి
యేడుగొండలపైన ♦ వేడుక బంగారు
మేడగట్టుగ కాంతి ♦ మెఱయువాఁడు
పరదేశిఁగొఱకిట్టు ♦ సిరిఁగూడి మనబొల్ల
వరమునని త్యోత్స ♦ వములతోడ
వఱలుచున్నాఁడు ♦ సేవింపవలయు మనకు
భుక్తిముక్తులనియ్యంగఁ ♦ బూనినాఁడు
సందియం బేల మనకుస ♦ త్యమయమిది యె
డందమునఁ గల్గుకోర్కుల ♦ బొందుటకును. ౮౭.

నీనామరూపని ♦ త్యానుసంధానంబు
మానీంద్రులకు నిత్య ♦ మంగళంబు
నీనామరూపని ♦ త్యానుసంధానంబు
దీనులకిలకామ ♦ ధేనుగణము
నీనామరూపని ♦ త్యానుసంధానంబు
జ్ఞానుల కానంద ♦ కారణంబు
నీనామరూపని ♦ త్యానుసంధానంబు
మానసవ్యథలకు ♦ మాన్పుమందు
నామరూపానుసంధాన ♦ నామజపము
చేసితొల్లింటి పెద్దలే ♦ చేటులేని
చిరతరానందపదమును ♦ జెందినారు
బొల్లవరమున నిత్య వి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౮౫.

కన్నారమే యెందుఁ ♦ గాని శ్రీహరిఁబోలి
యున్నట్టి దేవు నీ ♦ యుర్వి లోన
విన్నారమే మన ♦ విద్వత్తములు సెప్పి
సన్నుతింపఁగ హరి ♦ కన్నమిన్న
తిన్నారమే మన ♦ మెన్నఁడైనహరిప్ర
సన్ననామముకన్న ♦ మిన్నఫలము
అన్నారమే మన ♦ యనుభవంబునహరి
కన్నమిన్నగువేలు ♦ పలరుననుచు
నట్టి శ్రీహరి వెంకటే ♦ శాహ్వయంబు
పెట్టుకొని వెల్గుచున్నాఁడు ♦ పృథివిలోన
బొల్లవరమునఁబరదేశిఁ ♦ బ్రోచుకొఱకు
వెంకటేశునిగొల్వఁడీ ♦ వెజ్జులారా. ౮౬.

అతిరసంబులు తేని ♦ యను భుజించుటకన్న
హరిమీఁది పద్యంబు ♦ లధికతీపు
యావుపాలన్నంబు ♦ నారగించుటకన్న
హరిమీఁది పద్యంబు ♦ లధికతీపు
కలకండ బాదాము ♦ కలిపితినుటకన్న
హరిమీఁదిపద్యంబు ♦ లధికతీపు
హల్వాజిలేబీల ♦ నారగించుటకన్న
హరిమీఁదిపద్యంబు ♦ లధికతీపు
ఇందుసుఖమిచ్చు నివియెల్ల ♦ నిందునందు
సుఖము గల్గును హరిపద్య ♦ సేవవలన
బొల్లవరమున పరదేశి ♦ బోధించినట్టి
వెంకటేశుని గొల్వఁడీ ♦ వెఱ్ఱులార. ౯౦.

కవులమంచును గొంద ♦ రవివేకబుద్ధులై
నవనవామృతరస ♦ ద్రవములూరు
పదముల నందంద ♦ వెదకిదొంగిలితెచ్చి
యదికి కవిత్వంబు ♦ నల్లితేటి
కదుపులు పూఁదెనె ♦ మనకిరాతులకిచ్చి
తుదకు నిష్ఫలములై ♦ తొలఁగినట్లు
మదమోహ కలితులౌ ♦ మానవేంద్రులకిచ్చి
యెదఁగోర్కి దీరక ♦ హీనులగుచుఁ
బొదులు చుందురు రీరీతి ♦ పుడమిజనులు
వదనముల నెత్తఁజాలక ♦ వక్రమతులు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టిరమాధీశ! ♦ వెంకటేశ. ౯౧.

కడుపునఁబుట్టిన ♦ కన్నియనమ్మిన
ట్లుడుగనియాశచేఁ ♦ బుడమిరేండ్ల
కడకేగి వారికిఁ ♦ గౌతుకంబొదవించు
నుడువుల నోడఁగూర్చు ♦ నూత్నమయిన
తొడవుగాఁగఁగవిత్వ ♦ ధోరణిచెలువార
కడుగీర్తిమీఁకిలఁ ♦ గలుగుదీని
నుడివినాఁడనునాకు ♦ బొడవైనబహుమతి
నిడుమంచు వారిచ్చు ♦ పడుపుగాసు
కడుపునిండుఁగ భుజియించి ♦ కాలమిట్లు
గడుపుకా కవులనుబట్టి ♦ కాలయముడు
మిడుతలనుఁబోలె నగ్నిలో ♦ బడగవేల్చు
విశదముగబొల్లవరపురి ♦ వెంకటేశ. ౯౨.

పరదేశిభక్తిచే ♦ గురుబిక్షలనుగొని
కడుపార భుజియించి ♦ జ్ఞానపత్రి
నుడుగక సేవించి ♦ యోగంబు ధరియించి
పిడుగులకైనను ♦ బెదరిపడక
నిడువకెంజడలును ♦ నిల్వూటంగినిఁదాల్చి
నడుమున గోచియు ♦ నగుమొగంబు
గలిగి జీవేశ్వరైక్యత్వంబు ♦ గట్టిగ
మదిఁదలంచుచు బ్రహ్మ ♦ పదమునందు
కుదురుఁగాల్చి రిపులనా ♦ ర్గురిజయించి
పొదలుచున్నట్టిహరిభక్తి ♦ పూర్ణుడగుచు
బొల్లవరమునసిత్య వి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౯౩.

నారాయణుని దివ్య ♦ నామమంత్రముచేతఁ
ప్రహ్లాద బాలుండు ♦ భక్తుఁడయ్యె
నారాయణునిదివ్య ♦ నామమంత్రము చేత
ధ్రువుఁడొందెనిశ్చల ♦ ధ్రువపదంబు
నారాయణునిదివ్య ♦ నామమంత్రముచేత
నారదుండాత్మవి ♦ హారుఁడయ్యె
నారాయణునిదివ్య ♦ నామమంత్రముచేత
భీష్ముండు జగతి స ♦ భేద్యుఁడయ్యెఁ
దారకబ్రహ్మమంత్రమ్ము ♦ దారిదెలిసి
ధీరుఁడైనట్టిపరదేశిఁ ♦ జేరిహారిని
బొల్లవరముననిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౯౪.

తారకబ్రహ్మమం ♦ త్రవిశారదుండైన
వాఁడెపో మేటివి ♦ ద్వాంసులందు
నష్టాక్షరీమంత్ర ♦ మహరహంబుజపించు
వాఁడెపో మేటివి ♦ ద్వాంసులందు
ద్వాదశాక్షరమంత్ర ♦ తత్పరుండైనట్టి
వాఁడెపో మేటివి ♦ ద్వాంసులందుఁ
బ్రణవమంత్రరహస్య ♦ పద్ధతిదెలిసిన
వాఁడెపో మేటివి ♦ ద్వాంసులందు
ననుచునిమ్మంత్రజపముల ♦ నాచరించి
ఘనులుసంసారవారాశి ♦ గడచినారు
బొల్లవరమున నిత్యవి ♦ భూతితోడ
వెలసినట్టి రమాధీశ! ♦ వెంకటేశ. ౯౫.

పరమభక్తుండైన ♦ పరదేశిరెడ్డికిఁ
జిరతరాయుష్యంబు ♦ సిరియుమిగుల
హరిభక్తియునిరంత ♦ రాత్మవిజ్ఞానంబు
కరణత్రయవిశుద్ధి ♦ గలుగునటుల
హరివేంకటేశ్వరు ♦ డాశీర్వదింపుచుఁ
జిరకాలమీబొల్ల ♦ వరమునందు
నిరుపమానములైన ♦ నిత్యవైభవములఁ
బరిపూర్ణగాఁనిజ ♦ భక్తవరులఁ
గరుణఁబోషించుచుఁ గలికాల ♦ కల్మషములఁ
బొలియఁజేయునుగాత శ్రీ ♦ బొల్లవరము
పరిసరంబున నుత్తర ♦ పార్శ్వమందు
వెలసినట్టి రమాధీశ! ♦ వేంకటేశ. ౯౬.

ప్రొద్దుటూరనియెడు ♦ పురమునవివసించు
విప్రవర్యులలోన ♦ విదితయశుఁడ
శేషశాస్త్ర్యభిధాన ♦ శేముషీమంతుఁడఁ
బండితపామర ♦ ప్రజలకెల్ల
హృద్యంబుగాసీస ♦ పద్యశతముఁజేసి
వేంకటేశ్వరుపేర ♦ సంకితంబు
గావించినాఁడను ♦ సావధానంబుగాఁ
జదివియిందలిభక్తి ♦ సారమెఱిఁగి
బొల్లవరమునసుండెడు ♦ పుణ్యపురుషు
లెల్లదీనినిపయచేసి ♦ యుల్లమలర
నచ్చువేయించివెలయింపుఁ ♦ డార్యులార
వేంకటేశ్వరుకృపఁగాంచి ♦ వెలయఁగలరు. ౯౭.

# వెంకటేశ్వరశతకము.

ఈపద్యశతకంబు ♦ రేపుమాపుఁబఠింపఁ
దాపత్రయాంబుధి ♦ దాటఁగలరు
ఈపద్యశతకంబు ♦ రేపుమాపుబఠింప
శ్రీపతిసన్నిధిఁ ♦ జేరఁగలరు
ఈపద్యశతకంబు ♦ రేపుమాపుబఠింప
భూపాలురై భూమిఁ ♦ జుట్టఁగలరు
ఈపద్యశతకంబు ♦ రేపుమాపుబఠింపఁ
బాపంబులెడఁబాసి ♦ బ్రతుకఁగలరు
గాన నీపద్యములరెండు ♦ కాలములను
బరనసేసివనరులకు ♦ బ్రహ్మపదము
సులభమైయుండుఁగావున ♦ సుజనులార
భక్తితోడబఠింపుఁడీ ♦ భద్రముగను. ౧౮.

ఆచంద్రతారార్క ♦ మగుచునీశతకంబు
ప్రాచుర్యమునుగాంచి ♦ ప్రబలుఁగాత
భూచక్రముననుండు ♦ పురుషవర్యులకిది
వాచోవిధేయమై ♦ వరలుఁగాత
ప్రాచీననూతన ♦ పండితులీకృతిఁ
జూచినవారల ♦ సూయపడక
తోఁచినతప్పుల ♦ డాచిపెట్టఁగఁబోక
సవరించిపుణ్యంబు ♦ సంగ్రహింతు
రనుచు మిమ్ముల వేడెద ♦ ననఘులార
వెంకటేశ్వరనామధే ♦ యాంకితముగఁ
జేసినాఁడనునను ♦ దయచేఁగనుండు
బొల్లవరముననివసించు ♦ పుణ్యులార. ౧౧.

జపతపస్వాధ్యాయ ♦ విపులధర్మనిరూఢి
యలర విప్రచయంబు ♦ వెలుఁగుఁగాక
జనులనుదమకన్న ♦ తనయులటుల నేలి
వసుధేశసంఘంబు ♦ వఱలుఁగాక
మూఁడుమాఱులువాన ♦ మునకువర్షముగల్గ
సస్యసమృద్ధియుఁ ♦ జఱుగుఁగాక
యంగనామణులుము ♦ త్తైదువ్లైసతీ
గుణముఁబాయక వెలుం ♦ గుదురుగాక
కవులకేవేళవిజయంబు ♦ గలుగుఁగాక
కొమరులనపత్యులకునుగ ♦ లుదురుగాక
యాయురారోగ్యభోగభా ♦ గ్యములుగలిగి
లోకమెల్లనుమిగులను ♦ శ్రీకమగుత

సంపూర్ణము.

శ్రీప్రొద్దటూరు నివాసుడయిన మామిళ్ళపల్లె శేష శాస్త్రుల్లు చేశిన భక్తిరస ప్రధానంబగు శ్రీ బొల్లవర వెంకటేశ్వర సీసపద్యశతకము

ఇట్లు,
డి. రాజశేఖరము.

Printed at the Janaki Printing Works, Proddatur

వెంకటేశ్వర శతకము

13526